



# కరపత్రం

SINCE 2014

గురువారం నవంబర్ 27 2025 | సంపుటి : 2 | సంచిక : 53 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4








మిగతాది 2లో

# జీఎంఆర్ ఏరోపార్క్ లో సఫ్రాన్ సెంటర్

◆ వర్చువల్‌గా ప్రారంభించిన మోడీ

◆ అభినందనలు తెలియచేసిన సిఎం రేవంత్



**జహైదరాబాద్,నవంబర్ 26:** తెలంగాణపై నమ్మకంతో హైదరాబాద్‌ను ఎంచుకున్న సఫ్రాన్‌కు సిఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. శంషాబాద్ సమీపంలోని జీఎంఆర్ ఏరోపార్క్ లో ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ సంస్థ సఫ్రాన ెనెలకొల్పుతున్న సెంటర్‌ను బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ ఆన్ లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కొత్త సదుపాయం ఏరోస్పేస్, రక్షణ రంగంలో తెలంగాణ వృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఇది భారతదేశంలో రాజుూ్రా ఇంజిన్‌ల మొట్టమొదటి మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ (వీ=ూ)సెంటర్ అని తెలిపారు. రూ. 1,300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ స్థానిక ఎంఎస్‌ఎంఈలకు, ఇంజనీరింగ్ కంపెనీలకు కొత్త వ్యాపార అవకాశాలను కల్పిస్తుందన్నారు. ఇవాళ సఫ్రాన్‌కు చెందిన ఎమ్88 మిలిటరీ ఇంజిన్ ఎమ్ఆర్‌వోకు కూడా శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. ఈ ఎమ్ఆర్‌వో భారత వైమానిక దళం, భారత నావికాదళానికి ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్.. భారతదేశంలోని ప్రధాన ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్ అని పేర్కొన్నారు. తెలంగాణలో 25 కంటే ఎక్కువ ప్రధాన ప్రపంచ కంపెనీలు, 1,500 కి పైగా ఎంఎస్‌ఎంఈలు ఉన్నాయన్నారు. తమ ప్రగతిశీల పారిశ్రామిక విధానం, ఎమ్ఎస్ఎమ్ఈ విధానం దేశంలోనే అత్యుత్తమమైన వాటిలో ఒకటిగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఏరోస్పేస్ పార్కులు, సెజ్‌లు ప్రముఖ ప్రపంచ కంపెనీల నుంచి అనేక భారీ పెట్టుబడులను ఆకర్షించాయన్నారు. సఫ్రాన్, బోయింగ్, ఎయిర్ బస్, టాటా, భారత్ ఫోర్జ్ వంటి సంస్థలు హైదరాబాద్‌ను తయారీ, పరిశోధన, అభివృద్ధి కోసం ఎంచుకున్నాయని సీఎం తెలిపారు. భారతదేశంలోని ప్రముఖ ఎమ్ఆర్‌వో, ఏరో ఇంజిన్ హబ్‌లలో హైదరాబాద్ ఒకటన్నారు. ఏరోస్పేస్, రక్షణ రంగంలో ఎగుమతులు గత ఏడాది రెట్టింపు అయ్యాయన్నారు. 9 నెలల్లో రూ. 30,742 కోట్లకు చేరుకున్నాయని తెలిపారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి తెలంగాణ ఏరోస్పేస్ అవార్డును పొందిందని గుర్తు చేశారు. ఏరోస్పేస్ పెట్టుబడులను ఆకర్షించడానికి నైపుణ్యం చాలా ముఖ్యమైన ప్రమాణమని చెప్పుకొచ్చారు. టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో తెలంగాణ 100 ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్‌లను (ఐటీఐఎస్) అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసిందని చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ విమానాల నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణపై దృష్టి పెడుతోందన్నారు.

30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని వెల్లడించారు.

# సోషల్ మీడియాలో దుష్ప్రచారం

## తప్పు చేసిన వారిని క్షమించం...పవన్& కళ్యాణ్



**కోనసీమ,నవంబర్26:** అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం శివకోడులో జరిగిన పల్లె పండుగ 2.0 బహిరంగ సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రజలను ఉద్దేశించి ఘాటైన ప్రసంగం చేశారు. పార్టీ అంతర్గత వ్యవహారాలపై, కూటమి ప్రభుత్వ భవిష్యత్తుపై, సోషల్ మీడియాలో జరుగుతున్న విమర్శలపై ఆయన స్పష్టమైన సందేశాలు ఇచ్చారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "మా పార్టీలో ఎవరు తప్పు చేసినా నేను క్షమించను" అని హెచ్చరించారు. పార్టీ క్రమశిక్షణపై రాజీ ఉండబోమని, తప్పులు చేసిన వారిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మాలని కోరుతూ.. "కొబ్బరి చెట్టును పెద్దకొడుకుగా ఎలా భావిస్తారో.. అలాగే కూటమి ప్రభుత్వాన్ని భావించండి" అని ఆయన అన్నారు. ప్రజలు అభివృద్ధి కోసం ఓర్పుతో సమయం ఇవ్వాలని, కూటమి ప్రభుత్వానికి కనీసం 15 ఏళ్ల స్థిరత్వం అవసరమని తెలిపారు. "ఈరోజుకీ వైసీపీ నాయకుల బూతులు, బుద్ధులు మారలేదు" అన్నారు. ప్రజాస్వామ్య విమర్శలను స్వాగతిస్తున్నామని, ప్రజలకు ఉపయోగపడే సూచనలను పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు. "మారకపోతే పవన్ కళ్యాణ్‌లో గట్టిదనం కూడా చూస్తారు" అంటూ ఘాటుగా స్పందించారు. అలాగే 2029లో వైసీపీ అధికారంలోకి వస్తామని చేస్తున్న వ్యాఖ్యలను తప్పుబట్టిన ఆయన, "రాజోలు గడ్డ నుంచి చెబుతున్నాను అది జరగదు" అని స్పష్టం చేశారు. "యువత సమస్యల కోసం నన్ను నిలదీయండి" అంటూ పిలుపునిచ్చారు. సమాజ మార్పులో యువత పాత్ర కీలకమని, వారు చెప్పే సమస్యలకు ప్రభుత్వం స్పందిస్తుందని చెప్పారు.




# ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణం

## హాజరైన మంత్రులు, ప్రముఖులు

**హైదరాబాద్,నవంబర్25**

తెలంగాణలో ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికల హాడావిడి మొదలైంది. ఈ క్రమంలో ఇప్పటి వరకు రిజర్వేషన్ ల అంశం మీద వాయిదా పడ్డ ఎన్నికల నోటిఫికేషన్ ను ఎట్టకేలకు తెలంగాణ ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ను విడుదల చేసింది. మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి.

2 లో




2లో..

# రవి సినిమాలు పైరసీ చేయలేదు

▪ ఐబొమ్మ కేసులో కొత్త ట్విస్ట్!

▪ విచారణలో కీలక విషయాలు వెల్లడి

**హైదరాబాద్,నవంబర్25 :** తెలుగు సినీ పరిశ్రమ ఆర్థిక మూలాలను దెబ్బకొట్టి పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ కేసులో విచారణ వేగంగా కొనసాగుతోంది. ఐదురోజుల పోలీసు కస్టడీలో సైతం నిందితుడు రవి వద్ద నుంచి కీలక సమాచారాన్ని తెలంగాణ పోలీసులు రాబట్టారు.



2లో..

# అవినీతి అనకొండ సిఎం రేవంత్

» మున్సిపాలిటీల విలీనం దారుణం

» మండిపడ్డ మాజీ మంత్రి కెటిఆంర్

**వరంగల్,నవంబర్26**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఆయన అన్నదమ్ములు, అనుయాయులతో కలిసి ఓ అవినీతి అనకొండ మాదిరిగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన హెచ్ఐఎల్‌టీపీ పాలసీపై ఆయన నిప్పులు చెరిగారు.



2లో..

# కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా.

▪ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావు

▪ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్,నవంబర్ 26 :** అధికార కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెలను గ్రామాల్లో కూల్చివేయాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడుతూ..




# వాస్తవాలు నేను నిరూపిస్తా: కౌశిక్‌రెడ్డి

**హుజూరాబాద్:**

చెక్ డ్యామ్‌లను కాంగ్రెస్ ప్రభుత్వం బ్లాస్ట్ చేసినట్లు అనుమానాలున్నాయని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. వాస్తవాలను తాను చూపిస్తానంటూ సవాల్ చేశారు కౌశిక్‌రెడ్డి. వాస్తవాలు చూపిస్తే పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామారావ రాజకీయాల నుంచి తప్పుకుంటారా?, అని ప్రశ్నించారు. లేకపోతే సీఎం రేవంత్‌రెడ్డిలా మాట తప్పుతారా అంటూ విమర్శించారు కౌశిక్‌రెడ్డి.

2 లో



మిగతాది 2లో


# భయాన్ని బలహీనపరుస్తున్నారు

» పదేపదే రాయితీలు ఇవ్వడమేంటి?

» రాయితీలు ఇవ్వడం సరికాదు

» ట్రాఫిక్ క్రమశిక్షణరాహిత్యాన్ని పెంచుతుంది

» ట్రాఫిక్ చలాన్ల డిస్కౌంట్లపై హైకోర్టు ఆగ్రహం



02

# తెలంగాణలో ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేయాలి: ఎస్ఈసీ

**హైదరాబాద్:**



# ఆటో కింద పడి 18 నెలల చిన్నారి మృతి

**బోధన్:**



# హైదరాబాద్‌లో నకిలీ ఐపీఎస్ .. గన్‌మెన్లతో హంగామా

**ఆసిఫ్‌నగర్:**

పోలీసు విభాగంలో ఏదైనా పని ఉంటే ఐపీఎస్, ఎన్ఐఏ అధికారి.. ఇతర ప్రభుత్వ విభాగాల్లో పనికోసం ఐఏఎస్‌గా అవతారమెత్తి ప్రజలను మోసగిస్తున్న వ్యకిని ఫిల్మ్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు.

# అవినీతి అనకొండ సిఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

పరిసర మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేసే ప్రతిపాదనపై తీవ్రంగా స్పందించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. 'మాజీ సీఎం కేసీఆర్ హయాంలో పది జిల్లాల తెలంగాణను 33 జిల్లాలుగా మార్చడం జరిగింది. అదే విధంగా కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త పురపాలికలు ఏర్పాటు చేశారు. తాండాలను అప్‌గ్రేడ్ చేసి 8,800 గ్రామ పంచాయతీలను 12,800కు పెంచడం జరిగింది. అధికారాన్ని వికేంద్రీకరించి, ప్రభుత్వాన్ని ప్రజల చెంతకు తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నం చేసింది' అన్నారు.'ఈ విషయంలో ప్రభుత్వం ఎవరితో చర్చించిందో తెలియదు. ఎందుకంటే, మున్సిపాలిటీల్లో ఎలాంటి తీర్మానాలు జరగలేదు. ఏ ఒక్క మున్సిపాలిటీ నుంచి కూడా కనీసం తీర్మానం తీసుకోలేదు. మున్సిపాలిటీలు కొలువు తీరి లేవు కాబట్టి ప్రజలతో నేరుగా అభిప్రాయ సేకరణ చేశారా ? అంటే అదీ చేయలేదు. అఖిలపక్ష సమావేశం పెట్టి అన్ని పార్టీల అభిప్రాయం తీసుకున్నారా ? శాసనసభ పెట్టి సభ్యుల అభిప్రాయం తీసుకున్నారా అంటే అదీ లేదు. మరి ఎవరి ప్రయోజనాల కోసం, ఎవరి ఎజెండా కోసం, ఎవరి శాశ్వత దీర్ఘకాలిక ఆలోచనల కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తుందో మాకైతే తెలియడం లేదు. ఏ కారణం చేత ఈ ప్రతిపాదనను తెచ్చారో కూడా స్పష్టంగా లేదు. కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, దళారుల ప్రయోజనాల కోసం మాత్రమే ఈ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది' అన్నారు.'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ పేరుతో కొత్త పాలసీని తీసుకువచ్చారు. పరిశ్రమలకు కేటాయించిన భూములు అపార్ట్‌మెంట్లకు ఇస్తున్నారు. గతంలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు ప్రజలను ఒప్పించి, ఉపాధి అవకాశాల కోసం భూములను సేకరించిన తీరుగానే, గత ప్రభుత్వాలు హైదరాబాద్ నగరంలో 9,300 ఎకరాల భూమిని పరిశ్రమలకు కేటాయించాయి. కానీ, ప్రస్తుతం ఆ భూముల్లో అపార్ట్‌మెంట్లు, విల్లాల నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారు. రైతుల నుంచి తక్కువ ధరకి భూములు తీసుకొని, వారికి తక్కువ ధర ఇచ్చి, సబ్సిడీపై పరిశ్రమలకు భూమిలిచ్చిన తర్వాత పరిశ్రమలు నడవాలి. ఉపాధి దొరకాలి. యువతకు ఉద్యోగాలు రావాలి. రాష్ట్ర ఆదాయం పెరగాలని మేము ఆశిస్తున్నాం. రేవంత్ రెడ్డి గారి వైఖరి ఇందుకు విరుద్ధంగా ఉంది. హైదరాబాద్‌లోని పరిశ్రమల యజమానులు వచ్చి,అపార్ట్‌మెంట్లు కట్టుకుంటాం, మాల్స్ కట్టుకుంటాం అంటే.. వారికి అడ్డికి పావుశేరు చొప్పున మార్కెట్ రిజిస్ట్రేషన్ ధరకు కాకుండా కేవలం ప్రభుత్వ రిజిస్ట్రేషన్ వాల్యూలో 30శాతం మాత్రమే చెల్లించి, భూమిని కన్వర్ట్ చేసుకోవడానికి రేవంత్ రెడ్డి అనుమతిస్తున్నాడు' అని ఆరోపించారు. 'హైదరాబాద్, వరంగల్ లాంటి నగరాల్లో పార్కులకు, పార్కింగ్‌లకు, బొందలగడ్డలకు, ఇల్లు కట్టుకోవడానికి జాగా లేదు. వీటికి జాగాలు వద్దట. కానీ, పారిశ్రామికవేత్తలు అడ్డికి పావుశేరుకు కొనుక్కున్న, ప్రభుత్వం ఇచ్చిన భూములను వారు ఇష్టం వచ్చినట్లు అమ్ముకుంటే మాత్రం రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపుతున్నారు. 9,300 ఎకరాల భూమి దాదాపు రూ.5లక్షల కోట్ల విలువైన ఆస్తి. దేశంలోని ఇతర రాష్ట్రాలు (ఉదాహరణకు ముంబయి) మిల్స్ కోసం ఇచ్చిన భూములను 50శాతం వెనక్కి తీసుకొని, ప్రజల అవసరాల కోసం వినియోగిస్తున్నాయి. రేవంత్ రెడ్డి 'అవినీతి అనకొండ' అని.. రేవంత్ రెడ్డి, ఆయన అన్నదమ్ములు, ఆయన అనుయాయులతో కలిసి ఒక అవినీతి అనకొండ మాదిరిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆ అవినీతి అనకొండ విశ్వరూపం ఏమిటంటే..రూ.5 లక్షల కోట్లు విలువైన తెలంగాణ ప్రజల ఆస్తిని దోచుకుపోవడానికి, ఉద్దేశపూర్వకంగా గత ప్రభుత్వాలు పరిశ్రమలకు ఇచ్చిన భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారు' అంటూ ధ్వజమెత్తారు.

## రవి సినిమాలు పైరసీ చేయలేదు

మొదటిపేజీ తరువాయి

మరి కొన్ని విషయాల్లో ఇంకా క్లారిటీ రావాల్సిన అవసరం ఉంది. తాజా మరో వారం రోజులపాటు పోలీసు కస్టడీ కోరుతూ నాంపల్లికోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఇదిలా ఉంటే కేసులో రోజుకో ట్విస్ట్ వెలుగు చూస్తోంది. తాజాగా నిందితుడు రవి ఏ సినిమాలు పైరసీ చేయలేదంటూ మరో బాంబు పేల్చారు పోలీసులు. ఐబొమ్మ, బప్పం పైరసీ వెబ్ సైట్‌ల ద్వారా చట్టవిరుద్ధంగా సినిమాలను పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉంచడంతోపాటు, ఆయా వెబ్ సైట్ల ద్వారా గేమింగ్ యాప్‌లు, బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేస్తూ కోట్ల రూపాయలు సంపాదించిన మాట వాస్తవమేనని, కానీ అప్పుడే విడుదలైన కొత్త సినిమాలను పైరసీ చేయడంలో ఐబొమ్మ వెబ్ సైట్ నిర్వాహకుడు రవికి ఎటువంటి ప్రమేయం లేదని తేల్చినట్లు సమాచారం. మూవీ రూల్స్ , తమిళ్ ఎంవీ ద్వారా పైరసీ సినిమాలను కొనుగోలు మాత్రమే రవి చేసేవాడని, అలా కొనుగోలు చేసిన కొత్త సినిమాలు క్వాలిటీ తక్కువగా ఉండేవని, అలా పూర్ క్వాలిటీతో కొన్న పైరసీ సినిమాలను టెక్నాలజీ ఉపయోగించి, హెచ్ డీ క్వాలిటీలోకి మార్చి ఐబొమ్మ, బప్పం వెబ్ సైట్‌లో పోస్ట్ చేసేవాడని తేల్చారు. దీంతో సినిమా పైరసీ కేసుల నుంచి ఐబొమ్మ రవికి కాస్త ఊరట లభించినట్లయ్యింది. కానీ గేమింగ్ యాప్‌లు ప్రమోట్ చేయడం, బెట్టింగ్ యాప్ లను తన వెబ్ సైట్ ల ద్వారా ప్రమోట్ చేయడం ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించడంతో రవి అడ్డంగా బుక్కైనట్లయ్యింది. ఐబొమ్మ రవి పోలీసులకు చిక్కడానికి కారణం తన గొయ్యి తానే తవ్వుకోవడం. తన డొమైన్‌ను తన సొంత అడ్రస్, ఈమెయిల్ ఐడీ, క్రెడిట్ కార్డు ఉపయోగించి కొనుగోలు చేయడమే రవి ఈజీగా ఖాకీలకు చిక్కేలా చేసింది. మొదట ఎన్‌జలా అనే కంపెనీ ద్వారా డొమైన్ రిజిస్ట్రేషన్ చేసిన రవి, ఐపీ వాల్యూమ్ అనే కంపెనీ ద్వారా హోస్టింగ్ వ్యవహారాలు మ్యానేజ్ చేసేవాడు. కంటెంట్ మ్యానేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ఈ మొత్తం వ్యవస్థను నడిపించేందుకు ఔట్ సోర్సింగ్ టీమ్ ఏర్పాటు చేసినట్లుగా నిర్ధారించారు. ఇలా వీళ్లెవరికీ రవితో సంబంధాలు లేవు. ఎవరెవరు, ఎక్కడి నుంచి ఎవరి కోసం పని చేస్తున్నారో తెలియకుండా ఈ మొత్తం వ్యవహారం నడిపించాడు.ఐబొమ్మ వెబ్ సైట్‌లోకి వెళ్లి సినిమా లింక్‌పై క్లిక్ చేయగానే వెంటనే యూజర్స్ ను గేమింగ్ యాప్, బెట్టింగ్ యాప్‌లకు రీడైరెక్ట్ చేసేలా బప్పం, ఐబొమ్మ పైరసీ వెబ్ సైట్లను డిజైన్ చేశాడు. అలా యూజర్ ఎంగేజ్మెంట్ ఆధారంగా బెట్టింగ్, గేమింగ్ యాప్ కంపెనీలు రవికి డబ్బులు చెల్లించేవి. లక్ష వ్యూవర్స్‌కు ఇంత మొత్తంలో డబ్బు చెల్లించేలా ముందుగానే మాట్లడుకునేవాడు. అలా ఆయా కంపెనీల నుంచి వచ్చిన డబ్బును ఇండియాలో తన బ్యాంక్ అకౌంట్‌కు మళ్లించేవాడు. అలా వచ్చిన డబ్బును వచ్చినట్లు మంచినీళ్లలా విదేశీ పర్యటనల కోసం ఖర్చు చేసేవాడట. ఇలా పైరసీ సినిమాలు మాత్రమే కొనలేదుకానీ, మిగతా చట్టవిరుద్ధమైన గేమింగ్ యాప్ ప్రమోషన్‌లతో కోట్లు దండుకోవడం నిందితుడి కొంపముంచింది.

## భయాన్ని బలహీనపరుస్తున్నారు

మొదటిపేజీ తరువాయి

ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రభుత్వం ఈ మధ్య వాహనాల రకాన్ని బట్టి.. 75 నుంచి 25 శాతం వరకు డిస్కౌంట్లు ఇస్తున్న విషయం తెలిసిందే. పేరుకుపోయిన పెండింగ్ చలాన్ల బకాయిలను రికవరీ చేసుకునేందుకు.. ప్రభుత్వం అప్పుడప్పుడు డిస్కౌంట్లు ఇస్తుంటుంది. ఇలా డిస్కౌంట్లు ఇవ్వడం వల్ల చట్టపరమైన పరిణామాల పట్ల ప్రజల్లో ఉన్న భయం, గౌరవం బలహీనపడతాయని హైకోర్టు వ్యాఖ్యానించింది. ముఖ్యంగా.. రాయితీలు ట్రాఫిక్ క్రమశిక్షణారాహిత్యాన్ని మరింత పెంచుతాయని, ప్రజలు నిబంధనలను ఉల్లంఘించినా ఏదో ఒక దశలో రాయితీ లభిస్తుందనే భావన పెరిగే అవకాశం ఉందని కోర్టు పేర్కొంది. ఈ-చలానా వ్యవస్థలో మార్పులు చేసి, ఉల్లంఘన వివరాలను స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించింది.ఇంటిగ్రేటెడ్ ఈ-చలానా వ్యవస్థను సవాల్ చేస్తూ హైదరాబాద్ తార్నాకకు చెందిన వి. రాఘవేంద్రచారి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ విచారించారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదిస్తూ.. ట్రిపుల్ రైడింగ్‌కు 1988 మోటారు వాహనాల చట్టం సెక్షన్ 128 రెడ్‌విత్ 177 ప్రకారం.. రూ. 100 నుంచి రూ. 300 మాత్రమే జరిమానా విధించాలి. కానీ దీనికి విరుద్ధంగా 2019 నిబంధన ప్రకారం.. రూ. 1000 విధిస్తున్నారని.. ఇది చెల్లదని వాదించారు. 2019లో సవరణ నిబంధనలను తెలంగాణ ప్రభుత్వం అన్వయించుకోకపోవడంతో.. 1988 నిబంధనల ప్రకారమే చలానా జారీచేయాల్సి ఉందన్నారు ప్రభుత్వ న్యాయవాది మహేశ్ రాజె తమ వాదనలు వినిపించారు. మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 200 కింద ట్రాఫిక్ ఉల్లంఘనలనేవి జరిమానా విధించదగ్గ నేరాలని తెలిపారు. అందుకు సంబంధించిన జరిమానాల వివరాలను వెల్లడిస్తూ ప్రభుత్వం 2007 జీవో 54 జారీ చేసిందని హైకోర్టుకు తెలిపారు. హైకోర్టు సూచనల మేరకు ప్రభుత్వం జరిమానాను పెంచుతూ 2011లో ఉత్తర్వులు జారీ చేసిందని.. ప్రస్తుత చలానా వ్యవస్థలో నిబంధనలన్నీ పొందుపర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. ట్రాఫిక్ ఉల్లంఘన జరిగినప్పుడు అది ఏ చట్టంలోని ఏ సెక్షన్ కింద ఉల్లంఘనగా పరిగణించబడిందనే వివరాలను చలానా జారీ సమయంలో స్పష్టంగా పొందుపరచగలిగే వ్యవస్థను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఈ మేరకు తీసుకున్న చర్యలు, వ్యవస్థ అభివృద్ధి ఏ దశలో ఉందో సమగ్ర నివేదికను డిసెంబర్ 9వ తేదీలోగా సమర్పించాలని హైకోర్టు హోంశాఖను ఆదేశించింది. ఈ సాంకేతిక మెరుగుదల కేంద్ర మోటారు వాహన నిబంధన 167 ప్రకారం తప్పనిసరి అని న్యాయమూర్తి గుర్తు చేశారు.

## హైదరాబాద్‌లో నకిలీ ఐపీఎస్ ..

మొదటిపేజీ తరువాయి

ఏసీగార్డ్సులోని కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పశ్చిమ మండలం డీసీపీ శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు.

చంపాపేటకు చెందిన బత్తిని శశికాంత్ (39) 3-డి ఏనిమేషన్ కోర్సు చేసి చిన్న కంపెనీ ఏర్పాటు చేశాడు. ఇతని స్వస్థలం ఏపీలోని ఉమ్మడి కర్నూలు జిల్లా నందికొట్కూరు. ఇటీవల షేక్‌పేటలోని అపర్ణ ఔరా అపార్టుమెంట్‌కు మకాం మార్చాడు. నేర్చుకున్న ఏనిమేషన్ కోర్సును ఉపయోగించి తన పేరిట నకిలీ ఐఏఎస్, ఐపీఎస్, ఎన్ఐఏ అధికారుల గుర్తింపు కార్డులు తయారు చేశాడు. పోలీసు, ఎన్ఐఏలో ప్రత్యేక ఆపరేషన్ల కోసం తనను ప్రభుత్వం నియమించిందని నమ్మబలుకుతూ తిరుగుతుండేవాడు. తమిళనాడుకు చెందిన విశ్రాంత సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రవీణ్, విమల్‌ను గన్‌మెన్లుగా నియమించుకున్నాడు. గన్‌మెన్లతో కలిసి షేక్‌పేటలోని గోల్డ్ జిమ్‌కు వెళ్లేవాడు. కసరత్తు చేస్తున్న సమయంలో ఫోన్ రింగ్‌కాగా ప్రత్యేక ఆపరేషన్‌కు వెళుతున్నానంటూ హడావిడిగా జిమ్ నుంచి బయటికి వెళ్లేవాడు.

ఈనేపథ్యంలో టీఎస్ఐఐసీలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్నానని, ఖాళీ స్థలాలు కేటాయించే విభాగానికి ప్రత్యేక ఐఏఎస్ అధికారినంటూ జిమ్ ఎండీ అలీ హసన్‌కు చెప్పాడు. పరిశ్రమ స్థాపన కోసం స్థలం కేటాయింపు జరిగిదంటూ నకిలీ అలాట్‌మెంట్ ఆర్డర్ తయారు చేసి అలీ హసన్‌కు చూపించి, రూ.10.50 లక్షల నగదు బ్యాంకు నుంచి బదిలీ చేయించుకున్నాడు. జిమ్‌కు వచ్చే మరో వ్యక్తి నుంచి రూ.10లక్షలు వసూలు చేశాడు. కేటాయింపు జరిగిందని చూపించిన స్థలం తన పేరుపై బదిలీ కాకపోవడంతో అలీ హసన్‌కు ఇతని ప్రవర్తనపై అనుమానం వచ్చి ఫిల్మ్‌నగర్ పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు శశికాంత్‌ను అరెస్టు చేసి రెండు చరవాణులు, ఆరు సిమ్‌కార్డులు, రెండు వాకీటాకీలు, నకిలీ ఐఏఎస్, ఐపీఎస్, ఎన్ఐఏ అధికారుల గుర్తింపు కార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఇతనికి గన్‌మెన్లుగా వ్యవహరించిన తమిళనాడుకు చెందిన విశ్రాంత సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రవీణ్, విమల్‌ను అరెస్టు చేయాల్సి ఉందని డీసీపీ శ్రీనివాస్ చెప్పారు.

## జీఎంఆర్ ఏరోపార్క్ లో సఫ్రాన్ సెంటర్

మొదటిపేజీ తరువాయి

తమ విజన్‌ను ఆవిష్కరించడానికి డిసెంబర్ 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగే తెలంగాణ రైజింగ్ 2047 - గ్లోబల్ సమ్మిట్‌కు అందరినీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నామని స్పష్టం చేశారు. బెంగళూరు-హైదరాబాద్‌ను డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ పాటు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

## ఆటో కింద పడి 18 నెలల చిన్నారి మృతి

మొదటిపేజీ తరువాయి

ఏడాదిన్నర చిన్నారి ఆటో కింద పడి మృతి చెందిన ఘటన సాలూర మండలం సాలంపాడ్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఇంటి ముందుకు ఆటోలో ఉల్లిగడ్డలు అమ్ముకుంటూ వచ్చిన బోధన్‌కు చెందిన వ్యాపారి అబ్దుల్ ఖాదర్ వద్దకు తల్లి అయేషాబేగం వెళ్లింది. ఆమెను వెనుకే చిన్నారి (18 నెలలు) కూడా పాకుతూ ఇంటి బయటకు వచ్చింది. ఉల్లి గడ్డల బేరం కుదరక తల్లి పక్కకు రాగా.. ఖాదర్ ఆటో ముందుకు పోనిచ్చాడు. పాపను గమనించకపోవడంతో ఆటో టైరు.. పాప తలపై నుంచి వెళ్లింది. తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందింది. అప్పటి వరకు కళ్లముందే ఆడిన పసి పాప విగతజీవిగా మారడంతో తల్లి కన్నీరుమున్నీరుగా విలపించింది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ ఎస్సై తెలిపారు. సాలంపాడ్ గ్రామానికి చెందిన ఇర్ఫాన్, అయేషాబేగం దంపతుల ఈ చిన్నారి మూడో సంతానం.

## కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా.

మొదటిపేజీ తరువాయి

బీసీ రిజర్వేషన్ల అంశంపై అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు.పంచాయతీ ఎన్నికల్లో..అన్ రిజర్వుడు స్థానాల్లో అన్ని చోట్లా నామినేషన్లు వేయాలని బీసీలకు ఆమె సూచించారు. 42 శాతం రిజర్వేషన్లలో ప్రధాన దోషి బీజేపీ అని ఆరోపించారు. బీసీలకు మోసం జరుగుతుంటే..ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నుంచి రియాక్షన్ లేదని విమర్శించారు. ప్రతిపక్షం గురించి తాను మాట్లాడనని.. మాట్లాడితే బద్నాం చేస్తారన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరాటం చేసిందేమీ లేదని కుండ బద్దలు కొట్టారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన సరిగ్గా జరగలేదన్నారు. అందుకే బీసీలకు రిజర్వేషన్ల విషయంలో అన్యాయం జరిగిందని తెలిపారు. మంత్రులు,ఎమ్మెల్యేల ప్రమేయంతోనే ఈ రిజర్వేషన్లు ఖరారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని స్వయంగా జిల్లా కలెక్టర్లే చెబుతున్నారన్నారు. బీసీ జనాభాను కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చేసి చూపిందని పేర్కొన్నారు. జిల్లాల వారీగా 5 శాతానికి పైగా బీసీ జనాభా తగ్గించి చూపించారని చెప్పారు.21శాతం మాత్రమే బీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇచ్చిందని గుర్తు చేశారు. పంచాయతీ ఎన్నికలతో జనం బాట కార్యక్రమంలో స్వల్ప మార్పులు చేశామని చెప్పారు. పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు గ్రేటర్ పరిధిలో జనం బాట కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించామన్నారు. తనపై బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వరరెడ్డి ఎందుకు స్పందిస్తున్నారో అర్థం కాలేదన్నారు.

ఏదైనా ఆరోపణలు చేస్తే.. అర్థం పర్థం ఉండాలని పేర్కొన్నారు. తాను ఎవరిపైనో ఆరోపణలు చేస్తే.. మహేశ్వరరెడ్డి తనపై ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. తన ఆరోపణలపై స్పందించి.. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మంచి ఒరవడికి శ్రీకారం చుట్టారని అభిప్రాయపడ్డారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఆక్రమించిన భూమి తనకెందుకని ప్రశ్నించారు. ఆ భూమిని ప్రజలకు ఇస్తే సరిపోతుందని కవిత తెలిపారు.

## ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణం

మొదటిపేజీ తరువాయి

తొలి దశ డిసెంబర్ 11 న పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఆ తర్వాత డిసెంబర్ 14, మూడో దశలో డిసెంబర్ 17న ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఎన్నికలు జరిగిన రోజు మధ్యాహ్నం తర్వాత ఎన్నికల అధికారులు రిజల్ట్ ను ప్రకటిస్తారు.మరోవైపు సర్పంచ్ ఎన్నికలపై ఇప్పటికే కేటీఆర్ కాంగ్రెస్ పై పంచ్ లు వేశారు. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ బీసీలను మోసం చేసిందంటూ ట్వీట్ చేశారు. మరోవైపు తెలంగాణ రాజకీయాల్లో సర్పంచ్ ఎన్నికలపై కూడా అన్ని పార్టీలు ఫోకస్ పెట్టాయి. మరోవైపు ఇటీవల జూబ్లిహిల్స్ బై పోల్స్ లో 25 వేల భారీ మెజార్టీతో గెలిచిన నవీన్ యాదవ్ ఈ రోజు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. అదే విధంగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ నవీన్ యావత్ తో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంకు మంత్రులు శ్రీధర్ బాబు, అజరుద్దీన్ తో పాటు డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, వీహెచ్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్ల మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపొందారు. ఎన్నికల అధికారులు నవీన్ యాదవ్ గెలుపుని అధికారికంగా ప్రకటించారు. మరోవైపు.. తనపై ఎంత చెడుగా ప్రచారం చేసిన కూడా భారీ మెజార్టీతో గెలపించిన ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. జూబ్లిహిల్స్ నియోజక వర్గంను రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతానని నవీన్ యాదవ్ చెప్పిన విషయం తెలిసిందే. ఇప్పటికే నవీన్ యాదవ్ ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ పెద్దల ఆశీర్వాదం కూడా తీసుకున్నారు.

## వాస్తవాలు నేను నిరూపిస్తా: కౌశిక్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో మిషన్ భగీరథలో భాగంగా తమ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 1200 చెక్ డ్యామ్‌లు నిర్మిస్తే వాటిని సీఎం రేవంత్ సర్కార్ కూల్చివేస్తుందంటూ కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం శంభునిపల్లి-పెద్దపల్లి గుంపుల మధ్య ఉన్న కూలిన చెక్ డ్యామ్‌ను కౌశిక్‌రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలు సందర్శించారు.ఈ క్రమంలోనే మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడారు. ఆ చెక్‌డ్యామ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేయడానికి ప్రయత్నించిని పోలీసులు ఇప్పటివరకూ ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని విమర్శించారు. ఇసుక మాఫియా కోసం రాత్రికి రాత్రే ఆ చెక్ డ్యామ్‌ను పేల్చివేశారని రైతులు, మత్స్యకారులు చెబుతున్నారని మండిపడ్డారు. అయితే దీనిపై ఎమ్మెల్యే విజయరామారావు స్పందించగా, దానికి కౌశిక్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. చెక్ డ్యామ్‌ను పేల్చేసినట్లు అనుమానాలున్నాయంటూనే వాస్తవాలను చూపిస్తానన్నారు.

## తెలంగాణలో ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేయాలి: ఎస్ఈసీ

మొదటిపేజీ తరువాయి

గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని దిశానిర్దేశం చేశారు. కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గురువారం నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియతో పాటు, భద్రత, పోలింగ్ ఏర్పాట్లపై ఎస్ఈసీ చర్చించారు. ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు. అదనపు డీజీ మహేష్ భగవత్, పంచాయతీ రాజ్ డైరెక్టర్ సృజన తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## నేనూ కాలుష్య బాధితుడినే

### - ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన

దేశ రాజధాని దిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుడంతో.. తానూ బాధితుడినేనని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం గంటపాటు వాకింగ్‌కు వెళ్లడంతో తనకు శ్వాస సంబంధిత సమస్యలు ఎదురైనట్లు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు విచారణలను వర్చువల్ మోడ్ కు మార్చడానికి బార్ అసోసియేషన్ అంగీకరిస్తే.. కోర్టు ఏకరీతి నియమాన్ని రూపొందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత రెండు వారాలుగా వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ)లు దారుణంగా పడిపోతుండడం.. తీవ్ర కాలుష్యం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తుండడంతో 60 ఏళ్లు పైబడిన న్యాయవాదులు వ్యక్తిగతంగా కోర్టుకు రావడానికి బదులుగా వర్చువల్ విధానంలో విచారణకు హాజరు కావడానికి అనుమతించాలని సీనియర్ న్యాయవాది రాకేష్ ద్వివేది విజ్ఞప్తి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సైతం రాకేష్ ద్వివేది వ్యాఖ్యలతో ఏకీభవించారు. 60 ఏళ్ల వయసులో తాము వాయు కాలుష్యంతో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. దీంతో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. తాను కూడా ఇబ్బంది పడుతున్నానన్నారు. జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌లతో ధర్మాసనం రెండు వారాల క్రితమే దిల్లీ కాలుష్యంపై న్యాయవాదులను హెచ్చరించింది. పరిస్థితులు తీవ్రంగా ఉన్నప్పుడు న్యాయవాదులు స్వయంగా కోర్టుకు హాజరు కానవసరం లేదని.. వర్చువల్ హియరింగ్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని లాయర్లకు సూచించింది. ఈ విషయంపై ప్రధాన న్యాయమూర్తితో చర్చిస్తామని తెలిపింది. దేశ రాజధాని దిల్లీలో వాయు నాణ్యత సూచీ తీవ్రంగా పడిపోతుండడంతో పర్యావరణ శాఖ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. దిల్లీ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో విధులకు హాజరయ్యే సిబ్బందిలో 50శాతం మంది ఇంటి నుంచే పనిచేయాలని, మిగిలిన సగం మంది మాత్రమే కార్యాలయాలకు రావాలని ఆదేశించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం-1986లోని సెక్షన్ 5 నిబంధన ప్రకారం ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని తెలిపింది. నగరంలో వాహనాల రాకపోకలను తగ్గించే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 50శాతం మందికి 'వర్క్ ఫ్రం హోం' నిబంధనను అన్ని సంస్థలూ పాటించాల్సిందేనని స్పష్టం చేసింది.

## అత్తింటి వేధింపులకు అల్లుడు బలి..!

భార్య కాపురానికి రాకపోవడంతో పాటు అత్తింటి నుంచి వేధింపులు ఎదురవడంతో%ా% ఆత్మ హత్యాయత్నానికి ప్రయత్నించిన అల్లుడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ ఘటన మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో చోటు చేసుకుంది..బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్ జగద్గిరిగుట్టకు చెందిన హరిప్రసాద్ (32)కు జగిత్యాల జిల్లా మెట్పల్లికి చెందిన పూజతో సుమారు మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి రెండేళ్ల కూతురు ఉంది. అయితే వివాహం అయినప్పటినుంచి వేరు కాపురం పెట్టాలని భార్య, అత్తమామలు హరి ప్రసాద్‌పై ఒత్తిడి తెచ్చారు. కాగా ఈ విషయంలో దంపతులిద్దరి మధ్య గొడవలు కావడంతో, తరచూ కూతురును తీసుకొని పూజ తన పుట్టింటికి వెళ్లిపోయేది. ఈ క్రమంలోనే ఈ నెల 2న పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించగా .. అక్కడ అందరి ముందు తన కుమారుడిని దుర్భాషలాడి, విషం తాగి ఆత్మహత్య చేసుకోవాలని తన కుమారుడ్ని రెచ్చగొట్టారని హరిప్రసాద్ తల్లితండ్రులు ఆరోపిస్తున్నారు. పంచాయితీ అనంతరం పూజ కుమార్తెను తీసుకుని వెల్దుర్తిలో నివాసముంటున్న తల్లిదండ్రుల వద్దకు వెళ్లింది. ఈ క్ర మంలో హరిప్రసాద్ ఈ నెల 18న వెల్దుర్తిలోని అత్తారింటిముందు పురుగులమందు తాగాడు. చుట్టుపక్కల వారి సాయంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. తన కుమారుడి మృతికి అతని భార్య పూజ, అత్తమామలు వరలక్ష్మి, కిషన్లతో పాటు బంధువులు రామాంజనేయులు, కిరణ్, శ్రీవాణిలు కారణమంటూ మృతుడి తండ్రి మల్లేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అభ్యర్థులకు అవగాహన సదస్సు



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో, మల్లాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అల్వాల శ్రీకాంత్ పలు రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. రేపటి నుండి 27, 28, 29 తేదీలలో నామినేషన్ దాఖలు చేయనున్న అభ్యర్థులకు అవగాహన కల్పించారు. ఎన్నికల నియమాలకు అనుగుణంగా అభ్యర్థులకు పలు సూచనలు చేశారు.కోరుట్ల నియోజక వర్గ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థుల నుంచి రేపటి నుంచి అంటే 27, 28, 29 తేదీలలో నామినేషన్లు స్వీకరించనున్నారు. నామినేషన్ పత్రంతో పాటు అభ్యర్థి ఫోటో, కులం, నో డ్యూస్, జనన ధృవీకరణ పత్రాలు, కొత్తగా తీసిన బ్యాంక్ ఖాతా నంబర్ జత చేయాలి.
అఫిడవిట్లో అభ్యర్థి, ఇద్దరు సాక్షుల సంతకం తప్పనిసరి.
SC, ST, BC లకు రూ.1,000/- జనరల్ అభ్యర్థులకు రూ.2,000/- డిపాజిట్ అమౌంట్ చెల్లించాలి. ఖర్చుల ప్రకటన కూడా తప్పనిసరి.

# మెటుపల్లి ఏఈకి .. ఏడీఈ గా పదోన్నతి

### - ఘన సన్మానం



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
మెటుపల్లి పట్టణంలో కరెంట్ డిపార్ట్‌మెంట్‌లో ఏఈగా పనిచేస్తున్న పిప్పోజి రవికి రాష్ట్ర ప్రభుత్వం ఏడీఈగా పదోన్నతి కల్పించింది.ఈ సందర్భంగా బుధవారం సుఖీభవ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు బొక్కెన పెల్లి నాగరాజు, రవి కి మిఠాయి తినిపించి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో బుధవారం శ్రీ రేణుకా పుట్ట ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా జరిగింది. కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు కూడా పాల్గొన్నారు.

# ట్రైకార్‌కి నిధుల విడుదల ఆలస్యం గిరిజనుల సంక్షేమంపై ప్రభావం

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**




రాష్ట్ర గిరిజనుల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం పనిచేస్తున్న షెడ్యూల్డ్ తెగల ఆర్థిక సహకార సంస్థ "ట్రైకార్" తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి -360 కోట్లు కేటాయించినా, నిధులు సకాలంలో విడుదల కావడం లేదని ట్రైకార్ తరపున న్యాయవాది రవి రాజ్ రాథోడ్ అసంతృప్తి వ్యక్తం చేశారు.
2025-26 ఆర్థిక సంవత్సరానికి -2,300 కోట్లు కేటాయించినా, ఎనిమిది నెలలు గడిచినా నిధుల విడుదల విషయంలో నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. బడ్జెట్ కేటాయింపులు కాగితాలకే పరిమితమైతే ప్రయోజనం లేదని, నిధులు విడుదల కాని పరిస్థితిలో సంస్థ కార్యకలాపాలు నిలిచిపోయాయని, గిరిజనుల ఆర్థిక సాధికారత కోసం వెంటనే నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మెటుపల్లిలో న్యాయవాదుల రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**



జగిత్యాల జిల్లా మెట్టుపల్లి పట్టణంలో బుధవారం జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో న్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు వక్తలు భారత రాజ్యాంగం గొప్పతనాన్ని కొనియాడారు. అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి రూపొందించుకున్న మన రాజ్యాంగం వలనే దేశంలో భిన్న మతాలు, కులాలు, సంస్కృతులు కలిసి ఉన్నాయని అన్నారు. అనంతరం న్యాయవాదులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు.

# చర్లపల్లి అభివృద్ధి పనులు - పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
ఉప్పల్ ఎమ్మెల్యే బండా రి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు, చర్లపల్లి డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నేమూరి మహేష్ గౌడ్ బుధవారం పరిశీలించారు. నాగార్జున నగర్ రోడ్ నెంబర్ 1 లో జరుగుతున్న సిమెంట్ కాంక్రీట్ రోడ్డు పనులను ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. చర్లపల్లి డివిజన్ వ్యాప్తంగా కాలనీల అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని డివిజన్ కుటుంబాలన్నీ హర్షిస్తున్నాయని మహేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
భార్య కాపురానికి రాకపోవడం, అత్తింటి వేధింపులు భరించలేక అల్లుడు హరిప్రసాద్ (32) ఆత్మహత్యాయత్నానికి పాల్పడి, చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ విషాదకర ఘటన మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. హైదరాబాద్ జగద్గిరిగుట్టకు చెందిన హరిప్రసాద్ వివాహం సుమారు ్న మూడేళ్ల క్రితం జగిత్యాల జిల్లా మెట్‌పల్లికి చెందిన పూజతో జరిగింది. వీరికి రెండేళ్ల కూతురు ఉంది. వివాహం జరిగినప్పటి నుంచే భార్య, అత్తమామలు వేరుకాపురం పెట్టాలని ఒత్తిడి తెచ్చినట్లు బాధిత కుటుంబసభ్యులు తెలిపారు.

# నిజాంపేట్‌లో కొత్త దేవాలయాల నిర్మాణ భూమి పూజ



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
నిజాంపేట్‌లోని ప్రశాంతి హిల్స్‌లో శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం వద్ద బుధవారం ఉదయం 10:46 గంటలకు ఉమామహేశ్వర స్వామి, శ్రీ సరస్వతీ దేవి దేవాలయాల నిర్మాణానికి భూమి పూజ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రశాంతి హిల్స్, మధురానగర్, శ్రీనివాసనగర్, ప్రగతి నగర్ పరిసర కాలనీల వాసులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# అయితు రమేష్ బాబు మృతి పట్ల వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆర్థిక సాయం

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 26**
జమ్మికుంట పట్టణం కొత్తపల్లికి చెందిన ముల్కనూర్ పాలు డీలర్ అయితు రమేష్ బాబు నిన్నటి రోజు అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న వాసవి క్లబ్ జమ్మికుంట ప్రతినిధులు, రీజన్ ఇన్‌చార్జ్ పవిత్రం శ్రీనివాస్ కి, డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇల్లెందుల కిషోర్ గారికి తెలియజేశారు.
వారి ఆదేశాల మేరకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ ప్రకటించిన తక్షణ ఆర్థిక సహాయం కింద, డిస్ట్రిక్ట్ వి 107ఏ గవర్నర్ ఇల్లెందుల కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో రూ. 25,000 (ఇరవై ఐదు వేల రూపాయలు) మృతుని కుటుంబానికి జమ్మికుంట వాసవి క్లబ్ సభ్యులు చేతుల మీదుగా అందజేశారు. కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని క్లబ్ తరఫున భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు అయితు రమేష్, ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్, ఐపిసి తంగళ్ళపల్లి రాజ భాస్కర్, జిల్లా ఆఫీసర్ గంప సురేందర్, వీణవంక జెర్సీ రామిడి శ్రీనివాస్, క్లబ్ సభ్యులు తంగళ్ళపల్లి శ్యామ్ కిషోర్, అయితు శ్రీనివాస్, అల్లాడి వీరన్న, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.
జమ్మికుంట వాసవి క్లబ్ తరఫున ఆర్థిక సహాయం అందజేసిన ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ కి, సెంథిల్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్లాస్టిక్ డ్రమ్ములకు రేడియం స్టిక్కర్లు

**- రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు చర్యలు**
**- పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ తూర్పాటి శ్రీనివాస్**






**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని అగ్రహారం స్టేజి వద్ద ప్లాస్టిక్ డ్రమ్ములకు రేడియం స్టిక్కర్లను అతికించడం జరిగిందని బుధవారం పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ తూర్పాటి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ రాత్రి వేళల్లో మూలమలుపులు, స్పీడ్ బ్రేకర్లు రోడ్డుపై స్పష్టంగా కనపడే విధంగా ప్లాస్టిక్ డ్రమ్‌లకు రేడియం స్టిక్కరింగ్ చేయడం జరిగిందని, రేడియం స్టిక్కర్లు వాహనదారులకు ముందుగానే హెచ్చరికలు అందజేసే విధంగా ఉండడంతో ప్రమాదాలను నివారించే అవకాశం ఉందని అన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ ర్యాలీ




**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవ ర్యాలీని విద్యార్థులు పాఠశాల నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుదేష్ కుమారి మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను పిల్లలకు వివరించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ముద్రకోల రాజు, అకాడమీక్ కోఆర్డినేటర్స్ ప్రవీణ్, మమతారెడ్డి, మిర్యాల మమత,లీలావతి, ఇన్చార్జులు అంజయ్య, అరుణ్, రజిత, ప్రవళిక, యశస్విని, హరీష పీఈటీలు సుధాకర్, తిరుపతి, మారుతి, కవిత , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆకునూరి సుధీర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డ్యూటీ పట్ల బాధ్యతగా ఉండాలి

**- ఆలయ హోంగార్డులకు ఈఓ సూచన**



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు బాధ్యతతో విధులు నిర్వర్తించాలని ఆలయ ఈవో ఎల్. రమాదేవి అన్నారు.బుధవారం ఆమె మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, భక్తులతో మర్యాదగా మాట్లాడాలని హోంగార్డులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఆలయ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా 76వ భారత రాజ్యాంగ దినోత్సవం



**కరపత్రం ప్రతినిధి మంథని నవంబర్ 27**
76వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంథని బస్ డిపో ఆవరణ లో ఉద్యోగులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి భారత రాజ్యాంగ నిర్మాణ ఆమోద దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ సూపరిండెంట్ సుజాత, మెకానికల్ సూపరిండెంట్ ఇక్బాల్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సాగర్ రెడ్డి, ఎడిసి ఐలయ్య, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు శనిగరపు సదయ్య మరియు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# నేషనల్ ఎస్సీ కమీషన్ కు ఫిర్యాదు చేస్తా..

### - కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ కల్వల శిరీష సంజీవ్

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 26:**



పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పట్ల ప్రోటోకాల్ పాటించకపోవడం పట్ల నేషనల్ ఎస్సీ కమీషన్ కు ఫిర్యాదు చేస్తానని రామగుండం కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ కల్వల శిరీష సంజీవ్ ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎంపీగా ఎన్నికైన గడ్డం వంశీకృష్ణ పట్ల అధికారులు చిన్నచూపు చూస్తూ అవమానిస్తున్నారని, ఇది సరైంది కాదన్నారు. ఇటీవల ఈఎస్ఐ హాస్పిటల్ స్థల పరిశీలనకు వస్తున్నామని అధికారులకు ముందస్తుగా సమాచారం ఇచ్చినా కనీస ఏర్పాట్లు కూడా చేయకపోవడం ఆయనను అవమానించేవిధంగా వారి వ్యవహారం ఉందన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో కూడా ప్రోటోకాల్ పాటించకుండా ఎంపీని ఆహ్వానించలేదని, ఇది క్షమించరానిదన్నారు. దీనిపై నేషనల్ ఎస్సీ కమీషన్ కు పోస్ట్ కార్డుల ద్వారా ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
గురువారం నవంబర్ 27 2025

## హౌసింగ్ బోర్డు కాలనీలో తాగునీటి సౌకర్యాన్ని కల్పించండి



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 26:**
రామగుండం హౌసింగ్ బోర్డు కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లికొండ రాజేష్ కోరారు. ఈ మేరకు బుధవారం రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ వాసులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న నీటి సమస్యను, మంచినీటి సరఫరాను మైనార్టీ కాలనీలకు అందజేయాలని, మెయిన్ పైప్ లైన్ నుండి డొమెస్టిక్ పైప్ లైన్ కు కనెక్షన్ ఇవ్వాలని కోరారు. వెంటనే స్పందించిన రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ యుద్ధ ప్రతిపాధికన త్రాగునిటీ వసతిని అందజేస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లికొండ రాజేష్, హైమధ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండంకు భవిష్యత్తులో మహార్దశ

### - కాంగ్రెస్ పార్టీ నాయకులు దీటి బాలరాజు

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 26:**
మంత్రివర్గ క్యాబినెట్ సమావేశంలో రామగుండంలో ఎనిమిది వందల మెగావాట్ల సామర్థ్యం కలిగిన కొత్త విద్యుత్ ప్లాంటు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ రావడంతో రామగుండంకు భవిష్యత్తులో మహార్దశ ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు దీటి



బాలరాజు అన్నారు. బుధవారం స్థానిక చౌరస్తాలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా రామగుండంలోని బి- పవర్ హౌస్ లో 800 మెగావాట్ల కొత్త విద్యుత్ ప్లాంటు ఏర్పాటు కోసం ఎమ్మెల్యే చేసిన ప్రయత్నం సాకారమైందని అన్నారు. ఇటీవల రూ.900 కోట్లతో నియోజకవర్గంలో ఎమ్మెల్యే సారధ్యంలో అన్ని విధాల అభివృద్ధి పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. కొత్త విద్యుత్ ప్లాంటు పూర్తి అయితే స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేతగానితనంతో ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు. చిల్లర మాటలతో ప్రజలను మభ్య పెట్టారని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బిజెపి పార్టీలు ఉనికి కోసం నిరసన కార్యక్రమాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలే వారికి బుద్ధి చెప్తారని హితువు పలికారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులతో పాటు స్థానిక మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## మైనారిటీ గురుకుల పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మైనారిటీ గురుకుల పాఠశాలలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నవంబర్ 26,1949 ముసాయిదా కమిటీ ఆమోదించిందని చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆమోదించడం పొందిందని, రాజ్యాంగం వల్లనే అందరం సమాన హక్కులు పొందుతున్నామని,అన్ని మతాలు కులాలు వారికి రాజ్యాంగం ఆమోదయోగ్య గ్రంథం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్



వేషధారణలో ఏడవ తరగతి విద్యార్థి చరణ్ తేజ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఆదివాసి జాగృతి జిల్లా అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 26**
జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ ఆదేశాల మేరకు జాగృతి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం ఆమోదించిన రోజును పురస్కరించుకొని కరీంనగర్ కోర్టు చౌరస్తా లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి భారత రాజ్యాంగ దినోత్సవ సంబరాలు జరుపుకొన్నారు.
ఈ సందర్భంగా ప్రతి పౌరునికి స్వేచ్ఛను, సమానత్వాన్ని, కల్పించింది భారత రాజ్యాంగం అని ,భారత రాజ్యాంగాన్ని




కాపాడుకుందాం, అంబేద్కర్ ఆలోచన విధానంతో ప్రతి పౌరుడు పయనించాలని, వారి యొక్క ఆశయాలను కొనసాగించాలని సామాజిక తెలంగాణ లో పాలుపంచుకోవాలని ఈ విషయంలో జాగృతి ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు శ్రీరాముల రమేష్, ఆదివాసి జిల్లా అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, ఎస్సీ సెల్ నాయకులు చంటి శ్రీనివాస్ , మహిళా నాయకురాలు జంగా అపర్ణ, పోతన రూప,సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, ఆటో యూనియన్ కొత్తూరి రఘు, ఎండి హుస్సేన్, ఘర్ష గుర్తి విద్యాసాగర్ ,హెచ్ రాజు, ఇతరులు పాల్గొన్నారు

# దేశీయ ఉత్పత్తులను, మేకిన్ ఇండియా ను ప్రోత్సహించండి...

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 26**

దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం మన చేతుల్లోనే ఉంది బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ రమేష్....
జమ్మికుంటలో ఇంటింటా స్వదేశీ ప్రతి ఇంటా స్వదేశీ ప్రోగ్రాంలో గుజ్జ శ్రీనివాస్ రావు వ్యాఖ్యలు...
ఆత్మ నిర్భర భారత్ జిల్లా కార్యశాల సభాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో

ఉత్పత్తులకు బదులుగా దేశీయ ఉత్పత్తులను, మేకిన్ ఇండియా ను ప్రోత్సహించినప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని , స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బిజెపి కౌన్సిలర్ నెంబర్ గుగ్గిళ్ళ రమేష్ అన్నారు.

ఆత్మ నిర్వర్ భారత్ సంకల్ప అభియాన్ , ఇంటింటా స్వదేశీ ప్రతి ఇంటా స్వదేశీ ప్రోగ్రాం మంగళవారం రోజున జమ్మికుంట పట్టణంలో వర్క్ షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ రమేష్ మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో భారత దేశం మేక్ ఇన్ ఇండియా , ఆత్మ నిర్భర్ భారత్ దిశగా అడుగులు వేసిందన్నారు. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించి,



స్థానిక పరిశ్రమలకు మద్దతు అందించడానికి మోడీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. స్వదేశీ అవగాహన కార్యక్రమాలను నిర్వహించి , ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులు కొనుగోలు చేసేలా చూడాలని కోరారు. మేక్ ఇన్ ఇండియా ఉత్పత్తుల వాడకం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, తద్వారా భారత్ అభివృద్ధి చెంది ఇతర దేశాలపై ఆధారపడకుండా ముందుకు వెళుతుందని తెలిపారు. ప్రతి ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ ఇది కేవలం ఒక నినాదం కాదు మన దేశాన్ని స్వయం సమృద్ధి వైపు నడిపించే ఒక మంత్రం అని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుతో స్వదేశీ ఓ ప్రజా ఉద్యమంగా మారిందన్నారు. సెప్టెంబర్ 25న దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ప్రారంభమైన ఈ స్వదేశీ ప్రచార ఉద్యమం డిసెంబర్ 25 న భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పాయి జయంతి



వరకు కొనసాగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్, ఆత్మనిర్భర భారత్ కో కన్వీనర్లు గుజ్జ శ్రీనివాస రావు, సింగిరెడ్డి కృష్ణారెడ్డి, రంగు భాస్కరాచారి, నరసింహారాజు, స్టేట్ కౌన్సిలర్ నెంబర్
పుప్పాల రఘు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జమ్మికుంట పట్టణ , మండల అధ్యక్షులు కొలకాని రాజు, సంపెల్లి సంపత్ రావు, గణేష్, రాజ్ కుమార్, విజయ్, షీలా జయ ప్రకాష్, కొండ్ల పాపయ్య మరియు జిల్లాలోని అన్ని మండల అధ్యక్షలు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళి

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 26**
అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

ప్రారంభానికి ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి , చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని విషయాలు సంక్షేమానికి పెద్ద పీట వేస్తాయని , ప్రజలందరికీ కనీస అవసరాలను కల్పించడంలో చాలా కీలకంగా వ్యవహరిస్తుందని చెప్పారు. ప్రభుత్వం, ప్రభుత్వం నిర్వర్తించాల్సినటువంటి బాధ్యతలను రాజ్యాంగంలో చాలా చక్కగా తెలియపరచడం జరిగినదని వాటన్నిటిని కూడా ప్రభుత్వాలు వివిధ సందర్భాలలో తప్పనిసరిగా అమలుపరిచి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలని తెలిపారు.

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా చాలా




ఘనంగా సంవిధాన్ దినోత్సవంగా నేడు జరుపుకుంటారని , ఇదే రోజున జాతీయ చట్ట దినోత్సవం కూడా జరుపుకుంటారని చెప్పారు .రాజ్యాంగాన్ని దత్తత తీసుకున్న నేడు భారత రాజ్యాంగ విలువలను ప్రజలకు తెలియపరుస్తామని, ప్రధానంగా రాజ్యాంగం ప్రాధాన్యత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతుందని , రాజ్యాంగం ప్రాధాన్యత ఆశయాలను గురించి చక్కగా తెలియపరచడం జరుగుతుందని అన్నారు .

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేద వర్గాలకు ఎటువంటి హాని జరగకుండా వారి సంక్షేమమే పరమావధిగా భావించి ప్రత్యేకమైన ప్రణాళికలను , విషయాలను రాజ్యాంగంలో పొందుపరచాలని పూర్తి చేశారు.

అంబేద్కర్ విశిష్ట సేవలు అందించాలని రాజ్యాంగ కమిటీ అధ్యక్షునిగా పనిచేసిన వారు ప్రజల శ్రేయస్సై అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగానికి లోబడి కార్యక్రమాలను చేపట్టి సంక్షేమానికి పెద్దపీట వేయాలని సూచించారు.

ప్రజలందరూ ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని భారత రాజ్యాంగ విలువలను పరిరక్షించాలని కోరారు వేడుకల సందర్భంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి "రాజ్యాంగం ఒక గొప్ప మార్గదర్శకం" "రాజ్యాంగ సూత్రాలు అభివృద్ధికి బాటలు"" నాటికలు ఆలోచింపచేసాయి.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కెసిఆర్ హయాంలోని పనులకే కాంగ్రెస్ ప్రభుత్వం రంగులు

- మంచి జరిగితే కాంగ్రెస్ పేరు చెడు జరిగితే కేసీఆర్ పేరా..!
- ఆర్ అండ్ బి డిఈ వివరణ ఇచ్చిన అధికారులు పట్టించుకోలేదు
- బిఆర్ఎస్ నిర్మించిన కట్టడాలకు ఇందిరమ్మ పేరు పెట్టుకున్నారు
- వేములవాడ పట్టణ బిఆర్ఎస్ నాయకులు

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో నిర్మించిన నిర్మాణాలకే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రంగులు వేస్తోందని, మంచి జరిగితే కాంగ్రెస్ పేరు.. చెడు జరిగితే గత బిఆర్ఎస్ ప్రభుత్వం పై నెట్టివేయడం దారుణమని వేములవాడ పట్టణ టిఆర్ఎస్ నాయకులు అన్నారు. బుధవారం చల్మెడ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ సెస్ డైరెక్టర్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, నిమ్మశెట్టి విజయ్, నీలం శేఖర్, మారం కుమార్ లు మాట్లాడుతూ



వేములవాడ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో పేదల కోసం గత ప్రభుత్వంలో బస్ డిపో వద్ద డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం కోసం ప్రభుత్వ భూమిని సేకరించి దాదాపు 144 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని ప్రణాళిక సిద్ధం చేసి పునాది నుండి స్లాబ్ వరకు నిర్మించిన తరుణంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈనాడు వాటికి ఇందిరమ్మ ఇల్లు అని పేరు పెట్టి పేదలకు ఇస్తామని కేవలం వాళ్లకు నచ్చిన వాళ్లకే 144 మంది లిస్ట్ లో పేరు చూపించి, స్థలాలు లేని దాదాపు 1500ల మంది లబ్ధిదారులకు మొండి చేయి చూపించారని మండిపడ్డారు. అర్హత గల నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసంపూర్తిగా గత రెండు సంవత్సరాల నుండి ఎలాంటి మరమ్మత్తు పనులు చేయక, రాగడి నేల కావడంతో పూర్తికాని ఫ్లోరింగ్ మీద నిలబడడంతో కూలిపోయిందని, దీనిపై ఆర్అండ్ బి డిఈ భద్రయ్య వివరణ ఇచ్చారని, డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం జరిగినప్పుడు కేవలం ఫ్లోరింగ్ సిమెంటు, కాంక్రీటు కలుపుకోవడానికి మాత్రమే నామమాత్రంగా వేసామని తెలిపారని, పూర్తిస్థాయిలో ఫ్లోరింగ్ నిర్మాణం కాలేదని వారే స్పష్టంగా చెప్పారని అన్నారు. కూలితే కేసీఆర్ పేరు లేదంటే కాళేశ్వరం పేరు తీయడం కాంగ్రెస్ వాళ్లకు అలవాటైపోయిందని అన్నారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్లు జోగిని శంకర్, ముద్రకోల వెంకన్న, నాయకులు వాసాల శ్రీనివాస్, అంజద్ పాషా, ఉమర్, సత్యనారాయణ రెడ్డి, మంతెన సందీప్, దమ్మ భాస్కర్, రాకేష్, రఫిక్, షాహిద్, అసద్, మేడిపల్లి రాజు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాల మార్పుపై నాయకుల నిరసన

**కరపత్రం ప్రతినిధి జ్యోతి నగర్(రామగుండం), నవంబర్ 26:**
కేంద్ర ప్రభుత్వం ఇటీవల కార్మిక చట్టాలను సవరించి కార్మిక సంక్షేమానికి విఘాతం కలిగించిందని ఐఎన్టియుసి నాయకులు బాబర్ సలీం పాషా తెలిపారు. బుధవారం ఆయన ఎన్టిపిసి పిటిఎస్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశవ్యాప్త నిరసనలో భాగంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపినట్లు వివరించారు. 11 సంవత్సరాలు దాటిన పార్లమెంట్లో కార్మికుల సంక్షేమానికి సంబంధించి ఇప్పటి వరకు ఒక్క అంశం కూడా చర్చించలేదని తెలిపారు. కార్మిక చట్టాల సవరణను బిఎంఎస్ తప్ప అన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకించాయని వివరించారు. కార్మిక




చట్టాల సవరణ అమలును వెంటనే నిలిపివేయాలని.. లేకుంటే దేశవ్యాప్త సమ్మెకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గతంలో కేంద్ర ప్రభుత్వానికి నిరసనగా రైల్వే కార్మికులు చేసిన సమ్మెతో ప్రభుత్వం దిగివచ్చిందన్నారు. ఇటీవల పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పట్ల ప్రోటోకాల్ ను ప్రభుత్వాధికారులు విస్మరించారని, ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. దళిత ఎంపీ పట్ల వివక్ష చూపుతున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఐఎన్టీయూసీ నాయకులు భూముళ్ల చందర్, ఆరేపల్లి రాజేశ్వర్, గోశిక రవి, కృష్ణమూర్తి, యాదగిరి, శంకర్, జమీల్, రాచకొండ కోటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.